19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 29 ఆగస్టు 2025 పేజీలు : 8

## ఘనంగా వినాయక చవితి వేడుకలు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 28:** ధర్మపురి పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం వినాయక చవితి అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. వీధివీధిన వాడ వాడల వినాయక విగ్రహాలను నెలకొల్పి ప్రత్యేక పూజలు జరిపారు. ధర్మపురి చింతామణి చెరువు కట్ట పై ఏర్పాటుచేసిన బారి వినాయకులు కనువిందు చేశాయి. వినాయక మండపాలను అందంగా అలంకరణలు చేసి వినాయకులను ప్రతిష్టించారు 11 రోజుల పాటు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉదయం ఊరేగింపుగా వినాయక ప్రతిమలను తీసుకువచ్చి మండపాలు ప్రతిష్టించారు.మేళా తాళాలతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా గణనాథులను మండపాలకు తీసుకువచ్చారు. ధర్మపురి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్నారు



### శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును

## పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (అంతర్గాం,) ఆగస్టు 28 :** శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి గురువారం పరిశీలించారు.రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏరియల్ మార్గం ద్వారా పెద్దపల్లి జిల్లా లోని గోలి వాడ పంప్ హౌస్ వద్ద ఉన్న హెలిపాడ్ వద్దకు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం అంతర్గాం లోని శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు ను సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి, టి పి సి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టుకు వస్తున్న వరద, ప్రస్తుతం ఉన్న నీటి నిలువ, దిగువకు వదులుతున్న వరద మొదలగు వివరాలను ముఖ్యమంత్రి తెలుసుకున్నారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణ పకడ్బందిగా ఉండాలని, వరద ముగిసే సమయానికి ప్రాజెక్టు నీటి నిల్వ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని సీఎం సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.వరద పెరిగే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల

-2లో

### ఆగ్రహించిన వరద గోదావరి

# అప్రమత్తమైన తీర జనావళి

**రామ కిష్టయ్య సంగన భట్ల**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, గోదావరి నది గణనీయంగా పెరిగింది. రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడం చేత, నది ఎగువ ప్రాంతాల నుండి నదిలో క్రమేపి వరద నీరు చేరుతున్న కారణంగా గోదావరి నీటిమట్టంలో గంటగంటకూ, మార్పు చోటు చేసుకుంటున్నది. నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టులోనికి భారీగా చేరిన ఇన్ ఫ్లో గణనీయంగా పెరగగా, తదనుగుణంగా ఇన్ ఫ్లో బట్టి అవుట్ ఫ్లో కొన సాగిస్తున్నారు. కడెం నుండి 700 అడుగుల గరిష్ఠ స్థాయికి గాను, బుధవారం రాత్రి 10.30 గంటలకు 696 అడుగుల ఎత్తుకు నీటిని స్థిరంగా ఉండేలా క్రమానుగతంగా 6గేట్లను ఎత్తడం ద్వారా గరిష్టంగా 42వేల క్యూసెక్కుల నీటిని ఉదయం నుండి వదిలారు. కడెం వరద నీటిని గోదావరి నది లోనికి వదలడంతో, సదరు నీరు ధర్మపురికి క్రమానుగతంగా చేరి, నీటి మట్టం అనుక్షణం పెరిగింది. ఉదయం నడి ఒడ్డున గల శ్రీ సంతోషి మాతా ఆలయం దాటి, రామాలయం సమీపానికి వరదలు చేరాయి.అలాగే శ్రీరాం సాగర్ ప్రాజెక్టు నుండి



అదే క్రమంలో అధిక వరద నీటిని గోదావరి లోనికి వదిలారు. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు శ్రీరాం సాగర్ ప్రాజెక్టుకు భారీగా చేరిన ఇన్ ఫ్లో బట్టి 1091 అడుగుల ఎత్తుకు గాను1089.20 అడుగుల ఎత్తును సరిచూసుకుని, రాత్రి 9.00కి 1లక్ష41వేల క్యూసెక్కుల నీటిని వదిలి క్రమేపీ 39 గేట్ల ద్వారా గరిష్టంగా 3,00,000 క్యూసెక్కుల నీటిని గోదావరి లోనికి వదిలారు. గురువారం ఉదయం వరకు సదరు నీరు ధర్మపురి క్షేత్రం ప్రాంతానికి

-2లో



## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ అశోక్‌కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 28 :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.జిల్లా కేంద్రంతో పాటు అనంతారం వద్ద గల వాగును, ధర్మపురి గోదావరి ప్రాంతాన్ని, రాయపట్నం బ్రిడ్జిని సందర్శించారు. ఈ సందర్భంగా నది వద్ద ప్రస్తుత నీటి మట్టం, ప్రవాహం వేగం, సేఫ్టీ బారికేడ్లు, రక్షణ చర్యలను పరిశీలించారు. భారీ వర్షాల వల్ల ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల నుండి నీటి ప్రవాహం కొనసాగుతున్న దృష్ట నీటి ప్రవాహం ఉధృతంగా ఉంటుంది కావున నది పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నీటి ప్రవాహాని అంచనా వేయకుండా స్నానాలు చేయడానికి నది లోపలికి వెళ్లే ప్రయత్నం చేయవద్దన్నారు. వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు.విద్యుత్ స్తంభాల సమీపంలోకి వెళ్లవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితిలో తప్ప బయటకు రాకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండాలని, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా చైతన్య పర్చాలని సూచించారు.స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ధర్మపురి సి.ఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్.ఐ ఉదయ్ కుమార్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం

## నిధులు ఇవ్వకనే పనులు నిలిచాయి

### -ఎర్దండి,ఫకీర్ కొండాపూర్ గ్రామల్లో పర్యటించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్



**చురకల విలేకరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (28) :** కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు ఇవ్వకనే హైలేవ వంతెన పనులు నిలిచాయని జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గురువారం ఇబ్రహింపట్నం మండలం లోని ఫకిర్ కోండాపుర్ హైలేవ వంతెన, ఎర్దండి గోదవరి నది తిరాలను రెవెన్యూ, గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులతో కలిసి అయాన పరిశిలించి పర్యటించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు భారత రాష్ట్ర సమితి హయంలో పక్కిర్ కొండాపూర్ – యమాపూర్ గ్రామాల మధ్య ఉన్న హై లెవెల్ వంతన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించగా వంతెన పనులు జరిగి పిల్లర్ల దశలో ఆగిపోయిందని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అట్ హై లెవెల్ వంతెన కోసం నిధులు కేటాయించడం విఫలమైందని తద్వారా గ్రామాల్లో రాకపోకలు అంతరాయం కలుగుతుందని, ప్రభుత్వాన్ని ఎన్ని సార్లు వేడుకున్న నిధులు మంజూరు చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాత శిథిలావస్థ ఇండ్లలో ఉన్న వారు మండల రెవెన్యూ అధికారి కార్యాలయాన్ని సమాచారం ఇస్తే పునరావాస కేంద్రాన్ని తగిన సమయంలో ఏర్పాటు చేసి మీకు కావలసిన సౌకర్యాలను కల్పిస్తారన్నారు.రైతులు వాగులు, వంకలు, చెరువులు , గోదావరి నది పరిసరాలకు వెల్లవద్దని, వర్షాలు తగ్గే వరకు మోటార్ల వద్దకు వెళ్లకుండా ఉండడం మంచిదన్నారు. వినాయక మండపాల వద్ద మండలి సభ్యులు, యువకులు, భక్తులు విద్యుత్ వైర్లతో జాగ్రత్తగా ఉండలన్నారు.ఎమ్మెల్యే వెంట ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎలాల దశరథ్ రెడ్డి, నాయకులు నేమూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

## రోళ్లవాగు ప్రాజెక్టుకు షెటర్లు బిగించాలి

**-మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**



**చురకలు విలేకరి, బీర్పూర్, ఆగస్టు 28 :** బీర్పూర్ మండలంలోని రోళ్ళవాగు ప్రాజెక్టుకు షెటర్లు బిగించాలని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రంలోని మెయిన్ కెనాల్ యూటికి రంధ్రం పడి నీరు పోలాలు, ఇండ్లలోకి చేరడంతో గురువారం దావ వసంత సురేష్ స్థానిక నాయకులు, రైతులతో పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రోళ్లవాగు ఆధునీకరించి పనులు చేపడితే కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రోళ్లవాగుకు షెటర్లు బిగించకపోవడంతో నీరు వృధాగా పోతుందన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో భారీ వర్షాలతో వరద నీరు పోలాలు, ఇండ్లలోకి చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పోలాల్లోకి వరద నీరు చేరి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కొల్ముల రమణ, నాయకులు సతీష్, శ్రీనివాస్, లక్ష్మినారాయణ, రాజేశం, రామచంద్రం, తిరుపతి, మహేందర్, జితేందర్, తిరుపతి, సుదర్శన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వినాయక నవరాత్రోత్సవాలు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,ఆగస్టు 28 :** మెట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వాసవి గార్డెన్లో నిర్వహిస్తున్నారు. గురువారం పాలాభిషేకం, సువర్ణ పుష్పార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి లక్ష్మి, మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు సంతోషిని దంపతులు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో నవీన్ సమత, కిరణ్ కుమార్ ధనలక్ష్మి, హరికృష్ణ రాధిక, కార్యదర్శి ఎల్మీ రవి, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ, దేవాలయ అధ్యక్షులు చాడ సురేష్, దొంతుల సంతోష్, చింత లవ కుమార్, చిట్టిమిల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు




**చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఆగస్టు 28 :** మెట్ పల్లి పట్టణంలోని షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహంలో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నేషనల్ ఐ డోనేషన్ ఫోర్ట్నైట్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెల్ముల శ్రీనివాస్ రావు కంటి రక్షణ గురించి పలు సూచనలు చేశారు. విద్యార్థులు ఎక్కువగా సెల్ఫోన్లు వాడుతున్నారని, దీంతో కంటిచూపుపై ప్రభావం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోహర్ తుకారాం, గంగాధర్, వసతి గృహ ఇంచార్జి శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఆగ్రహించిన వరద గోదావరి

# అప్రమత్తమైన తీర జనావళి



**మొదటి పేజీ తరువాయి...** చేరుకొనున్నందున అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తూ..... తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ ఎప్పటి కప్పుడు నీటి ఉధృతి సమాచారాన్ని అందుకుంటూ అధికారులను అప్రమత్తం చేశారు. గురువారం ఉదయం ధర్మపురిలోని మంగలి గడ్డ వద్దకు స్థానిక ఎమ్మెల్యే, సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేరుకొని గోదావరిని పరిశీలించి తగు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అధికారులతో సమన్వయం కలిగి ఎప్పటి కప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధర్మపురి తహశీల్దార్ శ్రీనివాస్, సీఐ రాం నర్సింహా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎస్ ఐ ఉదయ్ కుమార్, తమ సిబ్బందిని సమన్వయ పరిచే విధంగా ఉపక్రమించి, అనుక్షణం సమాచారాన్ని ప్రాజెక్టుల అధికారుల ద్వారా తెలుసుకుని, ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తూ, గోదావరి నది ఒడ్డున మకాం వేసి, దేవస్థానం పక్షాన మైకులలో ప్రకటింప చేస్తూ, తీరవాసులను అప్రమత్తం చేసే చర్యలు గైకొన్నారు. రెవెన్యూ అధికారులు గోదావరి తీరాన గల సంతోషి మాత ఆలయం లోనికి నీరు చేరగా, భక్తుల స్నానాలను నిలిపి వేసి, నది ప్రవాహం వద్దకు ఎవరినీ వెళ్లనీయకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. తీర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. గురువారం రాత్రి వరకు ఎస్సారెస్పీ నుండి 2.50లక్షలు, కడెం నుండి 40వేలు నిరవధికంగా నీరు గోదావరి లోనికి వదలగా, ధర్మపురి వద్ద నిలకడగా ఉండగా, అధికారులు అప్రమత్తంగా ఉంటూ, అవసరమైన చర్యలు తీసుకున్నారు.

### శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును

# పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి






**మొదటి పేజీ తరువాయి...**ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. గోదావరి నీటిని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా జంక్షన్ లాగా ఎల్లంపల్లి ప్రాజెక్టును ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిందని సీఎం తెలిపారు. నిపుణులు, ఇంజనీర్ల సూచనలు, సలహాలు తీసుకొని కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ , అన్నారం, సుందిల్ల ప్రాజెక్టు పునరుద్దరణ, మరమ్మత్తు అవకాశాలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట ఇరిగేషన్ సి.ఈ. సుధాకర్ రెడ్డి, ఎస్.ఈ. శ్రీనివాస్ గుప్తా, అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు, ఆర్డీవో గంగయ్య, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అంతర్గాం మండలం ఎల్లంపల్లి ప్రాజెక్టును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు, వీరి వెంట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, సిపి అంబర్ కిషోర్ ఝా, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, ఇరిగేషన్ సీ.ఈ. సుధాకర్ రెడ్డి, జిల్లా లోని ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గాలింపు చర్యలు ముమ్మరం చేయాలి

**- కేకే మహేందర్ రెడ్డి**

**-జిల్లా కలెక్టర్, ఎస్పీలతో పోన్‌లో మాట్లాడిన సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి**



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట **ఆగస్టు 27 :** పశువులను మేపుతూ నర్మాల వాగు దగ్గరికి వెళ్ళిన గంభీరావుపేట మండలం నర్మాల క్యాంప్ కు చెందినా నాగయ్య ఐదుగురు పశువుల కాపరులువాగు ఉదృత్తంగా ప్రవహించడంతో వాగులో గల్లంతునైన పంపుకాడి నాగయ్య అనే పశువుల కాపరి... నర్మాల వాగు మధ్యలో చిక్కుకున్న నలుగురు పశువుల కాపరులతో పోన్ లో సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడారుఅధైర్య పడొద్దు,మిమ్మల్ని సురక్షితంగ బయటకు తీసుకొచ్చే విధంగా అన్ని విధాల అధికారులు కృషి చేస్తున్నారని వారికి కేకే మనోధైర్యాన్ని కల్పించారు,వాగులో చిక్కుకున్న నులుగురికితో పాటు వాగులో గల్లంతైన నాగయ్యను వెతకడానికి ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పీ మహేష్ బీ గీతే తో పోన్ లో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడారు

# వాడ వాడలా కొలువుదీరిన గణనాథులు

**-ఎదుర్కొంటూ వినాయకులకు స్వాగతం పలికిన భక్తులు**
**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 28 :** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని బుధవారం వాడవాడలా విభిన్న ఆకృతిలో గణనాథులు కొలువుదీరాయి. యువజన సంఘాలు,కుల సంఘాల,గణేష్ ఉత్సవ నిర్వాహకులు అధ్వర్యంలో ఖత వారం నుంచి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ కోసం అన్ని ఏర్పాటు చేసుకొని పెద్ద ఎత్తున గణనాథులను వారికి నచ్చిన విధంగా సాంస్కృతిక, కార్యక్రమాలు భాజా భజంత్రీలు, డప్పు చప్పులతో ఎదురుకొంటూ స్వాగతం పలికి వాడవాడల్లో నేలకోలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంతో పాటు కోరుట్ల, మెట్ పల్లి, ధర్మపురి,రాయికల్ పట్టణాల్లో, వివిధ మండల కేంద్రాల్లో, గ్రామాల్లో వినాయకచవితి పండగ బుధవారం ఘనంగా జరిగింది.కాగా వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమ య్యాయి.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ నిర్వాహకులు వివిధ ఆకృతుల్లో మట్టి గణపతులను కొలువు తీర్చారు. అర్చకులు ఏర్పాటు చేసిన వినాయకుల కు ప్రత్యేక పూజలు నిర్వహించే భక్తుల కు తీర్థ ప్రసాద వితరణ చేశారు. నవ రాత్రి ఉత్సవాలు ఏర్పాటుకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఏర్పాట్లు చేసుకున్నట్లు మండప నిర్వాహకులు పెర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండపాలలో కొలువు దీరిన గణనాథులు

**-వినాయకులకు స్వాగతం పలికిన భక్తులు**
**ఆడంబరంగా వినాయక చవితి పండగ మహోత్సవం**
**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (28) :** వినాయక చవితి పండుగ మహోత్సవం పురస్కరిం చుకొని వాడవాడలా విభిన్న ఆకృతిలో గణనాథులు కొలువుదిరాయి. యువజన సంఘాలు, కుల సంఘాల, గణేష్ ఉత్సవ నిర్వాహకులు అధ్వర్యంలో గతవారం నుంచి నవరాత్రిఉత్సవల నిర్వహణ కోసం అన్ని ఏర్పాటు చేసుకొని పెద్ద ఎత్తున గణనాథులను వారికి నచ్చిన విధంగా సాంస్కృతిక, కార్యక్రమాలు భాజా భజంత్రీలు, డప్పు చప్పులతో ఎదురుకొంటూ స్వాగతం పలికి గ్రామాల్లో వాడవాడల్లో నేల కోలిపారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని గోదురు, తిమ్మా పూర్, తిమ్మాపూర్ తండా, యమాపూర్, ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి, బర్తిపూర్, మూలరాంపూర్ ,ఎర్దండి, కోమటి కొండాపూర్,వర్షకోండ్,కోజన్ కొత్తూరు,కేశపూర్,ఇబ్రహీం పట్నం, డబ్బ, అమ్మకపేట్, ఎర్రపూర్ గ్రామాలలో బుధవారం వినాయకచవితి పండగ ఘణంగ జరిగింది.వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా గ్రామాలలో గణేష్ ఉత్సవ నిర్వాహకులు వివిధ ఆకృతుల్లో మట్టి గణపతులను కొలువు తీర్చారు.అర్చకులు ఏర్పాటు చేసిన వినాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటుకు ఎలాంటి ఆటంకాలు కల గకుండా అన్ని ఏర్పాట్లు చేసు కున్నట్లు మండప నిర్వాహకులు పెర్కొన్నారు .తోమిది రోజులపాటు ఉత్సవాలు జరగన్నాయి.పలువురు ఉపవాస దిక్షలు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉత్సవకమిటిలు,నాయకులు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నోటీసు బోర్డులపై ఓటరు జాబితా ఉండాలి



**-జిల్లా పంచాయతీ అధికారి మదన్ మెహన్**

**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం అగష్టు (28) :** గ్రామపంచాయతీ నోటీసు బోర్డులపై ఓటరు జాబితా ఉండాలని జగిత్యాల జిల్లా జిల్లా పంచాయతీ అధికారి మదన్ మెహన్ అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ జాబితా ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల కోసం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారంగా గ్రామాల వారిగా ఓటరుల జాభితా ను సిద్ధం చేసి ఆయా గ్రామాల నోటిస్ భోర్డుల పైన ఉంచాలన్నారు.మండల కేంద్రంలో పబ్లికేషన్ ఓటర్ జాబితా , పోలింగ్ కేంద్రాల జాబితా లను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ మహమ్మద్ సలీం తో పాటు నోటిస్ బోర్డ్ పైన అమర్చారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సహాయకులు, జూనియర్ సహాయకులు, ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ లు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**చురకలు విలేకరి, మల్లాపూర్, ఆగస్టు 28 :** భారీ వర్షాల దృష్ట్యా గోదావరి తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచిం చారు.గురువారం మండలంలోని వాల్గొండ గోదావరి నది తీరాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పరిశీలించి స్థానిక పోలీసులకు అధికారులకు పలు సూచనలిచ్చారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలకు పునరావాస కేంద్రాలు, మౌళికవసతులపై ఆరా తీశారు. కాగా జగిత్యాల నుంచి నిర్మల్ వెళ్లే రహదారి లో గోర్రెపల్లి వంతెన ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి.ఈ సందర్భంగా రెవెన్యూ, గ్రామపంచాయతీ సిబ్బందికి భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు స్థానికంగా ఉండి ఎప్పటి కప్పుడు వరుద ఉధృతిని పరిశీలిస్తూ ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా సానిటేషన్ పనులు చేయాలని అలాగే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఆయన వెంట తహశీల్దార్ రమేష్, ఎంపిడిఓ శశి కుమార్, సిఐ అనిల్ కుమార్, ఎస్సై రాజు, ఎంపీవో జగదీష్ తదితరులు ఉన్నారు.

## నీట మునిగిన అనంతారం వంతెన....

**నిలిచిన రాకపోకలు...**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, ఆగస్టు 28 :** జగిత్యాల రూరల్ మండలంలోని అనంతారం బ్రిడ్జ్ పై నుంచి గురువారం ఉదయం నుండి వరద నీరు ప్రవహిస్తుండడంతో జగిత్యాల-ధర్మపురికి రాకపోకలు నిలిచిపోయాయి. కురుస్తున్న వర్షాల కారణంగా వంతెన పై నుండి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎలాంటి అపశృతులు దొరలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా జిల్లా అధికార యంత్రాంగం ఆదేశాల మేరకు పోలీస్ ఉన్నతాధికారులు ఇరువైపులా రాకపోకలను నిలిపివేశారు.వంతెన పై ప్రవహిస్తున్న వరద నీటిని పోలీసు ఉన్నతాధికారులతో పాటు రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఇదిలా ఉంటే జిల్లాలోని వాగులు, వంతెనలు దాటే క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ఎలాంటి ఆపత్కాల సమయంలోనైనా చిన్న చిన్న వాగులు, వంతెనలు కూడా దాటేందుకు సాహసించవద్దని సూచిస్తున్నారు.

## సహస్ర అపార్ట్మెంట్లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు



**చురకలు ప్రతినిధి,మెట్పల్లి,ఆగస్ట్ 28 :** పట్టణంలోని డి.ఎస్ టవర్స్ లో గల సహస్ర అపార్ట్మెంట్లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. వినాయక చవితి సందర్భంగా బుధవారం రోజు సాయంకాలం మట్టి వినాయక ప్రతిమను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. సహస్ర అపార్ట్మెంట్ ఉత్సవ కమిటీ చైర్మన్ బాశెట్టి హరీష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనే నినాదంతో గత ఐదు సంవత్సరాలుగా మట్టి వినాయకుని ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో మా అపార్ట్మెంట్లో పూజలు నిర్వహించుకుంటున్నాము మా అపార్ట్మెంట్లో ప్రసాద వితరణ కార్యక్రమంలో ప్లాస్టిక్ ప్లేట్లు గ్లాసులు ప్లాస్టిక్ వస్తువులను వాడకుండా స్టీల్ ప్లేట్లు వినియోగించుకుంటున్నామని అన్నారు ప్రజలు యువకులు మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడవల సిందిగా కోరారు. వినాయక నవరాత్రి పూజ కార్యక్రమాన్ని ఆస్థాన పండితుడు బాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించుకున్నారు ఈ పూజా కార్యక్రమంలో అపార్ట్మెంట్ అధ్యక్షుడు న్యాయవాది ఇనుగుర్తి సత్యనారాయణ. ప్రధాన కార్యదర్శి సంకు ఆనంద్ కోశాధికారి భీమేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు సామ మారుతి దూల్చంద్ భాటియా గారిపెల్లి శ్రీనివాస్ చకినం శశాంక్.మంచాల శివకుమార్ జవ్వాజి సత్యనారాయణ కటకం ప్రసాద్ మంచాల రాజ్ కుమార్. ఇనుగుర్తి జయప్రద సామ పద్మ మంచాల జ్యోతి భాశెట్టి స్రవంతి చకినం హారిక కటకం అశ్విని అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి ప్రతిమల పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (28) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని డబ్బా గ్రామంలో వినాయక చవితి సంధర్భంగా మట్టి గణపతి ప్రతిమలను ఎల్ఐసి , స్టార్ ఏజెంట్ దేశెట్టి జీవన్ పంపిణీ చేశారు. అందరూ గణపతి విగ్రహాలు మట్టితో చేసిన వాటిని వాడి పర్యావరణాన్ని కాపాడాలని సుచించారు.ఈ కార్యక్రమంలో తేలు రమేష్ ,పల్లె వేణు,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదపుటంచుల్లో స్థంభంపల్లి పెద్ద చెరువు

**-భారీగా వరదచేరడంతో తూము వద్ద కుంగిన కట్ట**
**-పరిశీలించిన అదనపు కలెక్టర్ బి ఎస్ లత**
**-తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్న అధికారులు**
**-చెరువుకు గండిపడితే 4 గ్రామాలు నీటమునిగే ప్రమాదం**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 28 :** ఎగువనుంచి వచ్చే వరదతోపాటు గత రెండురోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్థంభంపల్లి పెద్దచెరువులోకి భారీగా నీరుచేరి మత్తడిదునికే స్థాయికి చేరింది. దీనితో మత్తడి పక్కన చెరువుకట్ట కుంగడంతో బుంగ ఏర్పడి వరద తాకిడికి ఏ క్షనమైన కట్టతెగే ప్రమాదంఉండ డంతో గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అధికారులతో కలిసి ఈ చెరువునుపరిశీలించారు.తూము వద్ద కుంగిన ప్రదేశాన్ని పర్యవెక్షించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అధికార యంత్రాంగంఇసుకబస్తాలువేస్తు కుంగిన ప్రదేశంలోమరమ్మతులు చేపట్టారు. గతంలోకూడా భారీ వర్షాలతో వరదచేరి చెరువుమత్తడిదూకిన సమయంలో కట్ట కుంగిన పరిస్థితులు చోటు చేసుకున్న సంఘటనలున్నాయి.కేవలం ప్రమాదం సంభవించే పరిస్థితులు ఏర్పడినప్పుడు మాత్రమే అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతప్ప శాశ్వత మరమ్మతులు మాత్రం చేపట్టడంలేదు .ప్రతియేటచెరువునిండుకుండలామారిన ప్పుడు ఎక్కడ కట్టతెగి ప్రమాదంజరుగు తుందోననివెల్గటూర్,కుమ్మరిపల్లె,కోటిలిం గాల,పాశిగాం,తదితర గ్రామాల ప్రజలు భయఆందోళనకు గురికాక తప్పడం లేదు.స్థంభంపల్లి చెరువుకట్ట తెగితే పంటలతోపాటు,4గ్రామాలు ముంపుకు గురయ్యి భారీనష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.ఇలాంటి ప్రమాద పరిస్థితి ప్రతివర్షాకాలం ఏర్పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు శాశ్వత మరమ్మతులు చేపట్టక నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు మరోరెండుమూడు రోజుల పాటు కురిస్తేచెరువులోకి భారీగా వరద చేరి కట్టకు గండిపడే అవకాశం ఉందని,ఇలా జరిగితే చెరువు క్రింది గ్రామాలకు భారీనష్టంజరిగే ప్రమాద ముంది.ఇప్పటికైనా ఈ చెరువుకు శాశ్వతమరమ్మతులు చేపట్టి ప్రమాదం జరగకుండా చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఈకార్య క్రమంలోఆర్డీఓ మధుసూదన్, తహసీల్దా ర్ శేఖర్, సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్సై ఉమాసాగర్, మాజీ సర్పంచ్ మేరుగు మురళి గౌడ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కోటిలింగాలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి



**చురకలు విలేకరి, వెల్గటూర్, ఆగస్టు 28 :** మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన కోటిలింగాల ను పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దాలని అలాగే జగిత్యాల జిల్లా కేంద్రం నుండి కోటిలింగాల ఆలయం వరకు బస్సు పునరుద్ధరించాలని మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం ఆయన మాట్లాడు తూ గత ప్రభుత్వంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయం తో పాటు స్తంభంపల్లి వెంకటేశ్వర ఆలయం,కిష్టరావుపేట లోని నాగిపెల్లి లక్ష్మీ నర్సింహా ఆల యాలు రూ.కోట్లు వెచ్చించి అభివృద్ధి పర్చారని అన్నారు.ప్రస్తుతానికి కోటి లింగాల ఆలయం నిత్యం భక్తులతో రద్దీగా ఉండే పుణ్యక్షేత్రం అయినప్పటికీ ఈ ప్రాంతానికి బస్సు సౌకర్యం లేకా భక్తులు నానా ఇబ్బందులు ఎదురు కోవల్సి వస్తుందని.జగిత్యాల నుంచి వెల్గటూర్ వరకు వచ్చే ఆర్టీసీ బస్సును కోటిలింగాల వరకు వెళ్లే విదంగా రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే ప్రముఖ పుణ్యక్షేత్రం వేముల వాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయం నుండి ఒక ప్రత్యేక బస్సును భక్తుల దర్శనార్థం కొండగట్టు,ధర్మపురి,స్తంభంపల్లి,కిష్టరావ ుపేట, కోటిలింగాల వరకు ప్రత్యేక బస్సు ను ఏర్పాటు చేయాలని కోరారు. మండల పరిధిలోని స్తంభంపల్లి గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన హరిత హోటల్‌ను ప్రారంభించి టూరిస్టులకు,భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని, హరిత హోటల్ అందుబాటులో కి రావడం వలన సుదురా ప్రాంతాలనుండి వచ్చే భక్తులకు విశ్రాంతి తీసుకోవడానికి మంచి వెలుబాటుగా ఉంటుందని తెలిపారు. అలాగే స్తంభంపల్లి నుండి పాశిగామ కోటిలింగాల వరకు,కోటిలింగాల నుండి కాప్పరావుపేట వరకు,శాఖాపూర్ నుండి కిష్టరావుపేట వరకు అలాగే వెల్గటూర్ మండల కేంద్రం నుండి కుమ్మరిపల్లి మోడల్ స్కూల్ వరకు రోడ్డు మధ్యలో డివైడర్ నిర్మాణాలు చేపట్టి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను కోరారు. శాతవాహనుల తొలి రాజధానిగా పేరుగాంచిన కోటిలింగాలలో ఎన్నో చారిత్రాత్మక ఆనవాళ్లు బయట పడ్డా యాని వాటిని ఇక్కడ ఒక్క మ్యూజియం ఏర్పాటు చేసి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకు రావాలని ఆయన తెలిపారు. రాజక్కపల్లి నుండి కోటిలింగాల వరకు బోటింగ్ ఏర్పాటు చేస్తే పర్యాటక కేంద్రంతో పాటు షూటింగ్ ప్రాంతంగా చరిత్రలో నిలిచిపోతుందని గ్రామ పెద్దలు మండల వాసుల కృషితో పాటు మంత్రి అడ్లూరి ప్రత్యేక చోరువ తో అయ్యప్ప స్వామి ఆలయం పెద్దవాగు సమీపంలో నిర్మించడం వలన కోటిలింగాలకు ఇంకా భక్తుల తాకిడి పెరిగే అవకాశం ఉందని అలాగే రాబోయే పుష్కరాల వరకు వెల్గటూర్ లో పెద్ద వాగు వద్ద నిర్మించిన బ్రిడ్జి నుండి బోటింగ్ ను అందుబాటులో కి తీసుకువస్తే మండల కేంద్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని ఆయన చెప్పారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ తీసుకుని మండలంలో వ్యవసాయ కళాశాల పనులను త్వరితగతిన ప్రారంభించి అందుబాటు లోకి తీసుకు రావాలని ఆయన కోరారు.

# పెద్దపూర్ కెనాల్లో యువకుడు గల్లంతు

**-మాజీ జడ్పీటీసీ రాధ శ్రీనివాస్‌ల కుమారుడు శ్రీకర్ గల్లంతు**
**-కుటుంబాన్ని పరామర్శించిన,అడ్లూరి లక్ష్మణ్, జీవన్ రెడ్డి, జువ్వాడి నర్సింగరావు**



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఆగస్టు 28:**

రెండు రోజుల నుంచి ఎడతెరుపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాలో వినాయక నవరాత్సోవాలు భాగంగా మెట్ పల్లీ మండలంలోని పెద్దపూర్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.వినాయక చవితి రోజున విగ్రహాన్ని తీసుకురావడం కోసం పెద్దపూర్ గ్రామానికి చెందిన నలుగురు యువకులు ట్రాక్టర్ పై కోరుట్ల వైపు బయలుదేరగా మార్గం మధ్యలో రామరావుపల్లె శివారులో గల కాకతీయ కెనాల్లో అదుపుతప్పి ట్రాలీతో సహా ట్రాక్టర్ కెనాల్లోకి దూసుకెళ్లింది. దీంతో ముగ్గురు యువకులు ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడగా మాజీ జడ్పీటీసీ కాటిపల్లి రాధ శ్రీనివాస్ రెడ్డి కుమారుడు శ్రీకర్ గల్లంతయ్యాడు.శ్రీకర్ ఆచూకీ కోసం పోలీసులు సహాయక చర్యలు చేపట్టగా గల్లంతైన శ్రీకర్ కుటుంబం శోకసంద్రంలో మునిగి పోయారు.గురువారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్,మాజీ మంత్రి జీవన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి శ్రీకర్ ఆచూకీ పై ఆరా తీసారు.నీటి ప్రవాహం ఓవైపు వర్షం తో సహాయక చర్యలకు ఇబ్బంది ఏర్పడిన గ్రామస్తులు, పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.శ్రీకర్ ఆచూకీ లభ్యం కాకపోవడంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులకు నీటి ప్రవాహాన్ని తగ్గించాలని సూచించారు.

## గోదావరి నది తీర ప్రాంతాలను పరిశీలించిన అధికారులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (28) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని కోమటీకోండాపుర్, ఎర్దండి గ్రామంలోని గోదావరి నది పరివాహక ప్రాంతలను జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్ ,ఇబ్రహింపట్నం ఎంపిడిఓ మహమ్మద్ సలింలు గురువారం సందర్శించారు.ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శిలకి వర్షాలు భారీగా కురుస్తున్నందున స్థానికంగా ఉండి ఎప్పటికప్పుడు వరద ఉధృతిని పరిశీలిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా శానిటేషన్ పనులు కానీ,స్థానిక పునరావాస కేంద్రాలకు తరలించారహాలని సుచించారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు బొద్దుల సరిత,పుదరి మనోజ్ పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి



**చురకలు విలేకరి,కోరుట్ల ఆగస్టు 28 :** రాబోయే రోజుల్లో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున యెల్లో అలర్ట్ ప్రకటించినట్లు మున్సిపల్ కమిషనర్ గుండా రవీందర్ గౌడ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఏకీన్పూర్, కాలవగడ్డ, టీచర్స్ క్లబ్ కాలనీ తదితర వార్డులలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లను పరిశీలించిన కమిషనర్ అక్కడ నివసిస్తున్న ప్రజలను వెంటనే ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మరికొందరిని తాత్కాలిక షెల్టర్లలో ఉంచే చర్యలు తీసుకున్నారు. శిథిలావస్థలోని ఇళ్లలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండరాదని, అవసరమైన మరమ్మతులు పూర్తిచేసుకున్న తర్వాత మాత్రమే తిరిగి ప్రవేశించాలని ప్రజలకు సూచించారు.తీవ్ర వర్ష ప్రభావం దృష్ట్యా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ ప్రజలను ఆయన కోరారు. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ నంబర్: 9100039255 ను సంప్రదించవచ్చని కమిషనర్ స్పష్టం చేశారు.

## గోదావరి తీర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత**



**చురకలు విలేకరి, వెల్గటూర్, ఆగస్టు 28 :** మండలంలోని గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత సూచించారు. గత మూడు రోజులు గా కురుస్తున్న బారీ వర్షాల కారణంగా కోటిలింగాల గోదావరి వద్ద నీటి ప్రవాహం పెరుగుతుందని భక్తులు, ప్రజలు,నది వద్దకు రావద్దని ఆమె హెచ్చరించారు.మండల పరిధిలోని స్తంభంపల్లి పెద్ద చెరువును జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్.లత అధికారులతో కలిసి పర్యవేక్షించారు. గతంలో మిషన్ భగీరథ లో చెరువు కట్ట మరమ్మతులు చేపట్టారు.ఆ పనుల్లో నాణ్యత లోపించి చెరువు కట్ట వద్ద తూమ్ పక్కన గొయ్యి ఏర్పడిందన సమాచారం తో అక్కడికి వెళ్లి ముందు జాగ్రత్త చర్యగా అధికారులను అప్రమత్తం చేశారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల చెరువులోకి వరద నీరు వస్తుందిని పెద్ద చెరువు కట్ట కింద ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఆర్ఢిఓ మదసుధన్, తహసీల్దార్ ఆర్ శేఖర్,ఎంపిడిఓ కృపాకర్,సి ఐ రాం నర్శింహా రెడ్డి,ఎస్ ఐ ఉమాసాగర్ లు ఉన్నారు.

# సింగసముద్రం ఫీడర్ కెనాల్ పనులను పరిశీలించిన అధికారులు

**-ఇరిగేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నర్సింగ్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 28 :** ఎగువ మానేరు నుండి సింగసముద్రం కు వచ్చే ప్రధాన కెనాల్ పూడికతీత పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఇరిగేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నర్సింగ్ వెల్లడించారు. గంభీరావుపేట మండలం నరుమాల గ్రామ శివారులోని గొల్ల కేతమ్మ చెరువు సమీపంలో పీడర్ కెనాల్‌కు జరుగుతున్న పనులను బుధవారం ఇరిగేషన్ అధికారులు, గంభీరావుపేట,ఎల్లారెడ్డిపేట మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మలకపేట రిజర్వాయర్ నుండి చేపట్టిన 9వ ప్యాకేజీ పనులను పూర్తి చేయక పోవడంతో ఈ దుస్థితి నెలకొందని అన్నారు. పది పదకొండు ప్యాకేజీలు పూర్తిచేసి మల్లన్నసాగర్, కొండపోచమ్మ, రంగనాయక సాగర్‌లను నీటితో నింపడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ప్రాంత వాసులను ఎమ్మెల్యే కేటీఆర్ పట్టించుకోలేదని సవతి తల్లి ప్రేమ ప్రదర్శించారని దీనికి వైఫల్యం కేటీఆర్ కారణమని ఆరోపించారు. సింగసముద్రం కెనాల్ పట్ల సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డితో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమాచారం అందించగా కేకే మహేందర్రెడ్డి స్పందించి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారు. వెంటనే జెసిబి, ఎస్కలేటర్లతో పనులను ప్రారంభించారని ,ఇదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు కేటీఆర్‌తో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడి ఓ జెసిబిని తీసుకువచ్చి పనులు చేపట్టారని వివరించారు. ఈ ప్రాంతానికి సాగునీరు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని రైతులు ఎలాంటి ఆందోళన చెందొద్దని వ్యాఖ్యానించారు. సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి ప్రత్యేక చొరవుతో పీడర్ ఛానల్ నుండి సింగ సముద్రం వరకు ప్రభుత్వం ఒక జెసిపితో కాలువలో పేరుకుపోయిన పూడికను గడ్డిని తొలగిస్తున్నారు. ఎగువ మానేరు కాలువ నుండి నీరు సమృద్ధిగా రావడం కోసం ఇంజనీర్ అధికారుల పర్యవేక్షణ లో పూడికతీత పనులు జరుగుతున్నాయి ,ఏగువ మానేరు కాలువ ద్వారా సింగ సముద్రంలోకి సింగసముద్రం నుండి జక్కుల చెరువు లోకి జక్కుల చెరువు నుండి గాలం చెరు చెరువులోకి గాలం చెరువు నుంచి సంఘం చెరువులోకి సంఘం చెరువు నుంచి గిద్ద చెరువులోకి గిద్ద చెరువు నుండి మిడిల్ మానేరుకు పట్టి నీరు చేరుతుందన్నారు. సందర్శించిన వారిలో ఇరిగేషన్ ఏఈఈ హిమ బిందు, ఏ ఈ శ్రీకాంత్,గంభీరావుపేట ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్,సద్ది లక్ష్మారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి,జిల్లా నాయకులు పరస హనుమాన్లు,షేక్ గౌస్ బాయ్, నర్మాల నరసింహులు, కొండాపురం శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ పడిగెల రవీందర్ గుప్తా,కొమిరిశెట్టి తిరుపతి, బండారి బాల్రెడ్డి,అంతేరుపుల గోపాల్, గంట బుచ్చాగౌడు,మహబూబ్, మెండే శ్రీనివాస్ యాదవ్ తదితరులున్నారు.

# వాగులో చిక్కుకున్న రైతులను రక్షించేందుకు సహాయక చర్యలు

**-రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్**
**-ఎగువ మానేరు నుంచి నీటిని దిగువకు విడుదల**
**-వాగులో పశువుల కాపరి నాగయ్య గలంతు, గాలింపు కొనసాగుతుంది**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 28 :** వాగులో చిక్కుకున్న రైతులను రక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం మానేరు వాగులో చిక్కుకున్న రైతుల కాపాడేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి ఫోన్ ద్వారా కలెక్టర్,ఎస్పికు తగిన ఆదేశాలు మంత్రి పూర్ణం ప్రభాకర్ జారీ చేశారు. సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లో భారీ వర్షాలు కురుస్తున్నాయని, ఎగువ మానేరు ప్రాజెక్ట్‌కు వరద నీరు అధికంగా చేరడంతో,అధికారులు దిగువకు నీటిని విడుదల చేశారని, దీంతో మానేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోందని అన్నారు. ఈ క్రమంలో వాగు దాటుతున్న పశువుల కాపరి నాగయ్య గల్లంతయ్యాడని,ఆయన కోసం రెవెన్యూ,పోలీసు,రెస్క్యూ సిబ్బంది గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారని, మరోవైపు మానేరు వాగులో ఐదుగురు రైతులు చిక్కుకుపోయిన ఘటన చోటుచేసుకుందని,వారికి ఎలాంటి ప్రమాదం జరగకుండా రక్షించేందుకు అధికారులు యత్నాలు ముమ్మరం చేస్తున్నారని అన్నారు. భారీ వర్షాల ప్రభావంతో గంభీరావుపేట పరిసర ప్రాంతాల్లో రవాణా అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాలు జల మయం కావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, స్థానిక ప్రజలను జాగ్రత్తగా ఉండాలని, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని మంత్రి సూచించారు. హుటాహుటిన కలెక్టర్, ఎస్పీ ఘటన స్థలికి చేరుకొని సహాయక, రక్షణ చర్యలు తీసుకోనున్నారని,మరి కొద్దిసేపట్లో ఎస్‌డిఆర్‌ఎఫ్ టీం వస్తుం దని,వాగులు చిక్కుకున్న వారికి డ్రోన్ సహాయంతో పంపుతామని తెలిపారు.

# వినాయకుడికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజలు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 28 :** ఐ.డి.ఓ.సి.లో వినాయకుడికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూజలు చేయగా జిల్లా పోలీస్ కార్యాలయంలో వినాయకుడికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ప్రత్యేక పూజలు చేశారు. వినాయక చవితి సందర్భంగా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో మట్టి గణపతి విగ్రహాన్ని బుధవారం ఏర్పాటు చేయగా వినాయకుడికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడు జిల్లా ప్రజలను అందరిని సుఖ సంతోషాలు,శాంతి సౌభాగ్యాలు ప్రసాదించాలని కోరుతూ... అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేసారు. ప్రజలందరూ మట్టి గణపతులను మాత్రమే పూజించాలని, మన పర్యావరణాన్ని కాపాడాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమం లో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్,ఏఓ రాంరెడ్డి,కలెక్టరేట్ పర్యవేక్షకులు రాం చందర్,ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి,డీ డబ్ల్యూఓ లక్ష్మీరాజం,ఎల్డీఎం మల్లికార్జున రావు,తహసీల్దార్లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**శాంతియుత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి**

జిల్లా పోలీస్ కార్యాలయంలో వినాయకుడికి జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజలు. వినాయక చవితి సందర్భంగా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యక్రమంలో మట్టి గణపతి విగ్రహాన్ని బుధవారం ఏర్పాటు చేయగా వినాయకుడికి జిల్లా ఎస్పీ మహేష్ బి.



గితే ఐపిఎస్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించరు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడు జిల్లా ప్రజలను అందరిని సుఖ సంతోషాలు,శాంతి సౌభాగ్యాలు ప్రసాదించాలని కోరుతూ అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేసారు. ప్రజలందరూ మట్టి గణపతులను మాత్రమే పూజించాలని, శాంతియుత వాతావరణంలో నవరాత్రి



ఉత్సవాలు జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు,సి.ఐ లు,ఎస్.ఐ లు,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎగువ మానేరులో చిక్కుకున్న బాధితుడికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 28 :** గంభీరావుపేట మండలం ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న స్వామితోపాటు మిగిలిన నలుగురు బాధితులు పిట్ల మహేశ్, పిట్ల స్వామి, ధ్యానబోయిన స్వామి పరిస్థితిపైనా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఫోన్ ద్వారా మాట్లాడారు. బాధితులెవరూ భయపడొద్దని పూర్తిగా అండగా ఉంటామని బండి సంజయ్ భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్ సైతం అక్కడే ఉంటూ సహాయ చర్యల్లో పాల్గొంటున్నారని కేంద్రమంత్రి బండిసంజయ్ వారికి చెప్పారు. అధికారులతో మాట్లాడి బాధితులకు భోజనం అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. భయపడటం లేదని,అధికారులు కాపాడతారనే నమ్మకం ఉందని బాధితులు చెప్పారు. ధైర్యంగానే ఉన్నామని బండి సంజయ్‌కు బాధితులు ఫోను ద్వారా వివరించారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యాలయం వెల్లడించింది.

# యాదవ చారిటబుల్ ట్రస్ట్ కార్యవర్గం ఎన్నిక



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 28 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఎన్నికను పూర్తి చేసినట్లు, ఎన్నికలలో 34 మంది సభ్యులకు గాను 31 మంది సభ్యులు ప్రత్యక్షంగా కార్యవర్గ ఎన్నికలో పాల్గొన్నారని ప్రధాన ఎన్నికల అధికారి నుచ్చు శ్రీనివాస్ యాదవ్, సహాయ ఎన్నికల అధికారి పడాల సత్యనారాయణ తెలిపారు. యాదవ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడిగా మారం తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షుడిగా చిలారపు పర్వతాలు, ప్రధాన కార్యదర్శిగా గొడుగు రాజకొమురయ్య, ఉప కార్యదర్శిగా పర్శ బక్కయ్య, కోశాధికారిగా మేకల మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమ్మడబోయిన ఓదెల యాదవ్ ను ట్రస్ట్ గౌరవాధ్యక్షుడిగా నియమించారు. ట్రస్టీలుగా గంట రాములు, సంధనవేని రాజేందర్, పెగడ రమేష్, ధారబోయిన నరసింహం, మేకల కొమురయ్య, సల్వాల సుమలత,తాత రాజు యాదవ్, మల్లెత్తుల నాగరాజు లను ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. ఎన్నికైన కార్యవర్గానికి గురువారం ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను ప్రధాన ఎన్నికల అధికారి నుచ్చు శ్రీనివాస్ అందజేశారు. నూతనంగా ఎన్నికైన ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన యాదవ సంఘం పెద్దలు గంట రాములు యాదవ్, తొట్ల తిరుపతి యాదవ్, యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేని రాజేందర్ యాదవ్, సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# వరద పరిస్థితిని సమీక్షించిన అడిషనల్ కలెక్టర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 28 :** కరీంనగర్ లోయర్ మానేరు జలాశయాన్ని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సందర్శించారు. డ్యాములోకి వస్తున్న వరద ప్రవాహం వివరాలు తెలుసుకున్నారు. ఇన్ ఫ్లో 55 వేల క్యూసెక్కులు ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని సమీక్షిస్తూ దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని కుంటలు, చెరువుల పరిస్థితిని సమీక్షించాలని, ప్రమాద అవకాశాలను గుర్తించి అప్రమత్తం కావాలని అన్నారు. అనంతరం మానకొండూరు చెరువును పరిశీలించారు.

**ఎల్ ఎం డి వివరాలు**

దిగువ మానేరు జలాశయంలోకి 55 వేల 829 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోంది. డ్యామ్ కెపాసిటీ 24.034టీఎంసీలు కాగా ప్రస్తుతం15.652 టీఎంసీల నిల్వ ఉంది. 920 అడుగులకు గాను నీటిమట్టం 909.10కి చేరింది. వివిధ అవసరాల కోసం 269 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# దారుస్సలాంలో మీలాద్ దరూద్ కా దస్తర్ కార్యక్రమం విజయవంతం



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, ఆగస్టు 28 :** మానవాళికి మార్గాన్ని చూపిన మహనీయుడు..అజ్ఞానపు అంధకారంలోంచి,ప్రపంచాన్ని వెలికితీసి వెలుగులు నింపిన మహానుభావుడు.. సర్వ మానవాళికి శ్రేయోభిలాషిగా నిలిచే నైతికతలపై వెలుగులు నింపిన గొప్ప ప్రవక్త (మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) అని,ఆయన చూపిన మార్గంలో సమాజంలోని ప్రతి ఒక్కరూ నడవాలని,వారి సూచనలను అనుసరించి జీవితం గడపాలని సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫీజ్ సయ్యద్ మొయినుద్దీన్ ఖాద్రీ యూసుఫ్ అన్నారు.సున్నీ మర్కజి మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఎంఐఎం కార్యాలయం దారుస్సలాంలో.. ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అధ్యక్షతన మిలాదున్నబీ సందర్భంగా ఒక లక్షా పాతిక వేల సార్లు దరూద్ షరీఫ్ పఠనం జరిగింది.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ముస్లింలు హాజరయ్యారు.ఈసందర్భంగా మౌలాన అబుల్ కలాం మిస్బాహి,మౌలాన ఖయ్యూమ్ జియాయి మాట్లాడుతూ క్రీస్తు శకం 15వ శతాబ్దంలో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రస్తుత గల్ఫ్ దేశాల ప్రతికూల పరిస్థితుల్లో జన్మించారని,ఆయన (సల్లల్లాహు అలైహి వసల్లం) క్రీ.శ. ప్రపంచం మొత్తం చీకటి నుండి బయటపడింది. ఆయన మీ జీవితంలోకి తీసుకు రావడానికి వచ్చిన వెలుగు యావత్ మానవాళికి ఆదర్శం, ఆయన చూపిన మార్గంలో పయనిస్తే స్వర్గానికి చేరుకుంటారన్నారు. మౌలానా అబుల్ కలాం మిస్బాహి ప్రవక్త (స) అద్భుతాలను, విజయాలను వివరించారు. హాఫీజ్ యూసుఫ్ ఖురాన్ పఠనంతో కార్యక్రమం ప్రారంభమైంది. హాబీబ్ ఖాద్రి నాత్ చదివిన అనంతరం చివరగా దుఆ జరిగింది.ప్రత్యేకంగా ఎంఐఎం వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత అబ్దుల్ వాహేద్ ఒవైసీ, మాజీ ఎంపీ, మాజీ ఎంఐఎం అధ్యక్షుడు దివంగత సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసిలకు అల్లాహ్ స్వర్గం ప్రసాదించాలని, ప్రస్తుత ఎంఐఎం పార్టీ అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసిల కోసం ఆయురారోగ్యాలతో ఉండాలని దుఆ చేశారు.సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ ప్రతినిధులు,ఎంఐఎం నగర కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, ఎంఐఎం డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా మానవత్వాన్ని చాటిన పురుమల్ల



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 28 :** బీఆర్ఎస్ పార్టీ నాయకుడు 5వ డివిజన్ హుస్సేనీపుర అధ్యక్షుడు మీర్జా అస్మత్ అలీ బేగ్ ను బొమ్మకల్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మాజీ అసెంబ్లీ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ పరామర్శించారు. గత కొన్ని రోజులుగా అస్మత్ అనారోగ్యంతో బాధపడుతూ, ఇటీవల శస్త్రచికిత్స చేయించుకోగా..ఈ విషయాన్ని తెలిసి స్వయంగా నా ఇంటికి విచ్చేసి నన్ను పరామర్శించడం నాకు అపారమైన ఆనందాన్ని కలిగించిందన్నారు.రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ, ఆయన చూపిన మానవత్వం నిజంగా హృదయాన్ని హత్తుకునేలా ఉంది. "తమ్ముడు, నీకు ఏదైనా అవసరం ఉంటే, అది అర్ధరాత్రి అయినా నాకు సంకోచం లేకుండా ఫోన్ చేయి" అని అన్న మాటలు నాకు ఎంతో ధైర్యం నింపాయి. ఒక రాజకీయ నాయకుడి హృదయంలో ఇంత మానవీయత,ఇంత సానుభూతి ఉందని చూసి నాకు నిజంగా గర్వంగా అనిపించింది.పురుమల్ల శ్రీనివాస్ కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకుడిగానే కాకుండా, ఒక మానవతావాది అని ఆయన ఈ చర్యతో నిరూపించారు. ప్రజలతో అనుబంధం, శ్రేయస్సు పట్ల శ్రద్ధ, మానవ విలువలను కాపాడే దృక్పథం ఆయన వ్యక్తిత్వాన్ని మరింత ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి.నా అనారోగ్య సమయంలో నన్ను పరామర్శించేందుకు సమయం కేటాయించిన ఆయనకు నేను నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. రాజకీయాలు పక్కనబెట్టి ఒక మనిషి మరో మనిషికి అండగా నిలబడే ధైర్యం,ఆదరాభిమానాలు చూపే మనసు ప్రతి ఒక్కరికి ప్రేరణనిస్తుందని నేను నమ్ముతున్నాను.నా జీవితంలో ఈ సందర్భం ఒక చిరస్మరణీయమైన సంఘటనగా నిలిచిపోతుంది. నేను, నా కుటుంబ సభ్యులు పురుమల్ల శ్రీనివాస్ ఈ మనసుకు హత్తుకునే మానవత్వాన్ని ఎప్పటికీ మరిచిపోలేమని అస్మత్ అలీ బేగ్ చెప్పారు.

# వరల్డ్ ఛాంపియన్ చికితకు స్వాగతం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 28 :** ఆర్చరీ విభాగంలో ప్రపంచ యూత్ ఛాంపియన్ గా నిలిచిన చికిత పెద్దపల్లి నివాసి అయినందుకు ఎంతో గర్వకారణంగా ఉంది..

**కుమారి తానిపర్తి చికితకు నా అభినందనలు..**

**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**

అండర్ 21 కేటగిరి ఫైనల్ లో కొరియాకు చెందిన పార్క్ యేరీన్ పై విజయం సాధించి స్వర్ణ పతకం చేజిక్కించుకున్న పెద్దపల్లి నియోజకవర్గ ముద్దుబిడ్డ ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన కుమారి. తానిపర్తి చికిత మొదటి సారిగా హైదరాబాద్ కి విచ్చేసిన సందర్భంగా రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రివర్యులు వాకిడి శ్రీహరి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మరియు పలువురు ఎమ్మెల్సీ బలమురి వెంకట్ తో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు కలసి శుభాకాంక్షలు తెలిపి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు, వరదల పట్ల విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి




## -ఎన్పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి

**చురకలు విలేకరి, మెట్‌పల్లి, ఆగస్టు 28 :** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వచ్చే ఆకస్మిక వరదల నేపథ్యంలో విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతినే ప్రమాదం ఉందని,వాటి రక్షణకు అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని వినియోగారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందజేయడానికి అధికారులు, క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎన్పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి సూచించారు. నిర్మల్, కామారెడ్డి పర్యటనలో భాగంగా మార్గమధ్యలో మెటుపల్లి డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్షాల అత్యవసర సమీక్షా సమావేశంలో ఎన్పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగి ఇలాంటి విపత్తు సమయంలో రేయింబవళ్ళు కష్టపడి పనిచేయాలని, ప్రమాదాలు ముందే ఊహించి తక్షణం స్పందించాలని, అన్ని రక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా హితవు పలికారు. ప్రతీ సెక్షన్ లో కాంట్రాక్టర్లను యంత్రాలు, కార్మికులతో సిద్ధంగా ఉంచాలని స్తంభాలు, సామగ్రి నిలువ ఉంచుకోవాలని అధికారులను ఎన్పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో మెట్ పల్లి డీఈ మధుసూదన్, ఏడీఈ దురుశెట్టి మనోహర్, ఏఈలు అమరేందర్, రవి, ప్రదీప్, శివకుమార్, శ్రీనివాస్, అజయ్ మరియు జేఏఓలు రాజశేఖర్, కరీం, రాజేష్, తిరుపతిరావు పాల్గొన్నారు.

# జలదిగ్బంధంలో 'మూటపల్లి'



**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 28 :** భారీగా కురుస్తున్న వర్షాలకు రాయికల్ మండలం మూటపల్లి గ్రామానికి మూడు వైపులా వంతెనలు ఉధృతంగా ప్రవహించడంతో ఎటు వెళ్లలేని మూటపల్లి గ్రామస్తులు ఇటిక్యాల,రాయికల్ వంతెనలు మునిగి ప్రవహించడం, మూటపెల్లి,కొత్తపేట వంతెన కొట్టుకపోవడంతో గ్రామంలోనే గ్రామస్తులు మూటపల్లి -ఇటిక్యాల్, భూపతిపూర్ ఎక్స్ రోడ్డు - మూట పెల్లి, మూట పెల్లి -కొత్తపెట్, మూట పెల్లి- ఓడ్డెర కాలనీ గ్రామం కున్న మూడు వైపుల రహదారులు మూసుకుపోవడంతో అత్యవసర వైద్య అందాల్సివస్తే ఆదుకునేందుకు ఎవరు అటుగా వెళ్లే పరిస్థితులు లేరని గ్రామస్తులు వాపోయారు. లోతట్టు ప్రాంత రోడ్డు కల్వర్టులను ఎత్తు, విస్తారం పెంచి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఆగస్టు 28 :** కోరుట్ల నియోజకవర్గంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర బిజెపి నాయకులు డా.చీట్నేని రఘు కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యం లో శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ప్రజలు ఉండవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లోకి తరలివెళ్లాలని సూచించారు.గోదావరి తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని, ప్రజలు రోడ్లు, వంతెనలు దాటే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా భక్తులు మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# నిర్లక్ష్యంతో...నీట మునిగిన కాలనీ..



**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 28 :** రాయికల్ పట్టణంలోని నాలుగో వార్డు లో మురికి కాలువలు నిర్మించాలని పలుమార్లు అధికారులకు విన్నవించిన మంజూరైన మురుగు కాలువలు నిర్మించకపోవడంతోనే పట్టణంలోని నాలుగవ వార్డులో వరదకు కాలనీ ముంపుకు గురైందని మాజీ కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం రాయికల్ పట్టణంలోని నాలుగవ వార్డులో అభివృద్ధి నిధులు మంజూరైన మురుగు కాలువలు నిర్మించకుండా అవసరం లేకున్నా ఇతర ప్రాంతంలో నిర్మించడంతో కొద్దిపాటి వర్షానికి మునుగుతున్నాయని ఆరోపించారు. సిసి రహదారులు,మురుగు కాలువల నిర్మాణంలో అక్రమలపై కలెక్టర్‌కు ప్రజావాణిలో గతంలోనే ఫిర్యాదు చేశామన్నారు.అయినా అధికారులు స్పందిం చడం లేదని వెంటనే అధికారులు స్పందించి కాలనీవాసులు ఇబ్బందులు తీర్చాలని కోరారు.

# అమ్మవారి విగ్రహ రూపకల్పనకు అంకురార్పణ



**చురకలు విలేకరి,జగిత్యాల,ఆగస్టు 28 :** జగిత్యాల పట్టణంలో కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగే నవమి దుర్గశరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా గురువారం వేదబ్రహ్మణుల సమక్షంలో శ్రీమాన్ వంటి వేణుగోపాల కౌశిక అమ్మవారి రూపకల్పనకు అంకురార్పణ చేశారు.ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2వరకు కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్టలక్ష్మి ఆలయ ఆవరణలో దుర్గశరన్నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోవిందుల రాధాకృష్ణ, వేద పండితులు, కనకదుర్గా సేవ సమితి సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిగ్మా హాస్పిటల్ సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**-లక్ష్మణ్ కుటుంబానికి 30 లక్షలు నష్ట పరిహారం అందించాలి**

**-భాధితుడికి అండగా ఎన్ హెచ్.ఆర్.సి (ఎన్జీవో)**



**చురకలు విలేఖరి,జగిత్యాల, ఆగస్టు, 28 :** హాస్పిటల్స్ సిబ్బంది నిర్లక్ష్యంతో నిండు ప్రాణాలు బలి తీసుకున్న సిగ్మా హాస్పిటల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని,బైరి లక్ష్మణ్ కుటుంబానికి 30 లక్షల నష్టపరిహారం హాస్పిటల్స్ సిబ్బంది బాధితులకు అందించి వారిని ఆదుకోవాలని నేషనల్ హూమెన్స్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కి వినతి పత్రం అందజేశారు.సందర్భంగా నక్క గంగారాం మాట్లాడుతూ...జగిత్యాలలోని సిగ్మా ఆసుపత్రిలో ఇటీవల చికిత్స పొందుతూ రాయికల్ పట్టణానికి చెందిన బైరి లక్ష్మణ్ (45) కుటుంబ సభ్యులను జాతీయ మానవ హక్కుల మండలి (ఎన్.హెచ్.ఆర్.సి) ఎన్జీవో బృందం పరామర్శించింది. ఈ నెల 18న ఆరోగ్య సమస్యలతో లక్ష్మణ్‌ను ఆసుపత్రిలో చేర్చగా, ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.ఆరోగ్య శ్రీ పథకం కింద చికిత్స అందించేందుకు రెండు రోజుల పాటు ఎలాంటి చికిత్స చేయకుండానే అనుమతి కోసం నిరీక్షించారు. ఆ తరువాత, ఆరోగ్య శ్రీ ఎన్.జి.ఓ మిషన్ పనిచేయడం లేదని మరో రెండు రోజులు చికిత్స ఆలస్యం చేశారుని ఈ నెల 23న లక్ష్మణ్ చనిపోయినట్లు ఆసుపత్రి వర్గాలు ప్రకటించాయి. ఆగస్టు 18 మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆగస్టు 23 మధ్యాహ్నం 12 గంటల వరకు దాదాపు ఐదు రోజులు చికిత్స ఆలస్యం కావడంతోనే లక్ష్మణ్ చనిపోయారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయం తెలుసుకున్న ఎన్.హెచ్.ఆర్.సి బృందం ఈ ఘటనపై తగిన విచారణ జరిపి, ఆసుపత్రి నిర్లక్ష్యం వల్ల చనిపోయి లక్ష్మణ్ కు కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ సంఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు జరపాలని, లక్ష్మణ్‌కు చికిత్స చేసిన వైద్యులు ఎవరు, అసలు ఆసుపత్రిలో ఏం జరిగిందో తెలుసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌సి బృందం స్పందిస్తూ, విచారణ జరిపి లక్ష్మణ్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చింది. ఈ సంఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి, ఆసుపత్రి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీని దుర్వినియోగం చేస్తూ రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నందున ఆసుపత్రికి ఆరోగ్యశ్రీ పర్మిషన్‌ను తొలగించాలని కూడా కోరారు.?మృతుడి కుటుంబానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని, న్యాయం జరిగే వరకు పోరాడుతామని ఎన్‌హెచ్‌ఆర్‌సి బృందం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొక్కుల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు దేవసింగ్ రాథోడ్,సాంబారి కళావతి, తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి యువకుడి మృత్యువాత

**-పరామర్శించిన ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**



**చురకలు విలేఖరి,కరీంనగర్ ఆగస్టు 28 :** నగరం లోని కాశ్మీర్ కడ్డ ప్రాంతంలో నివాస ముంటున్న యూపీ బస్తీ జిల్లాకు చెందిన షజీ ఉర్ రహ్మాన్ (21) చింతకుంట గ్రామ పరిధిలో ఎలగందల్ రోడ్డులో మానేరు డ్యాం శివారు చింతకుంట కెనాల్ లో నీటిలో మునిగి మృతి మృతి చెందగా.. సమాచారం తెలిసిన వెంటనే స్థానిక కాశ్మీర్ గడ్డ మాజీ కార్పొరేటర్ ఆతిఫ్ ఆతినాతో కలిసి ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. కొత్తపల్లి ఎస్సైతో సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు చేపల వేటకు వెళ్లిన యువకులతో వివరాలను తెలుసు కున్నారు.రాష్ట్ర విపత్తుల నివారణ సంస్థ డిజాస్టర్ మేనేజ్మెంట్ టీం వెతికినప్పటి కీ యువకుడి శవం లభ్యం కాలేదు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మృతుడు షజీ ఉర్ రహమాన్ ఉపాధి కోసం కరీంనగర్ వచ్చి వడ్రంగి పని డోర్ల డిజైన్ చేస్తున్నాడు.శవం వెతికిన లభ్యం కాకపోవడంతో శుక్ర వారం ఉదయం గాలింపు చర్యలు చేపట్టే అవకాశం ఉందని స్థానికులు తెలిపారు.

## ముసాయిదా ఓటర్ జాబితాపై అభ్యంతరాలుంటే తెలుపాలి



**చురకలు విలేకరి,రాయికల్, ఆగస్టు 28 :** గ్రామ పంచాయతీల వారిగా రూపొందించిన ఓటరు తుది జాబితాను వచ్చేనెల 2న ప్రచురించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం,జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ, వార్డు సభ్యుల ముసాయిదా ఓటర్ జాబితాను మండల పరిషత్ కార్యాలయంలో, మండలంలోని 32 గ్రామ పంచాయితీ కార్యాలయంలో నోటీసు బోర్డుపై అందుబాటులో ఉంచినట్లు ఎంపీడీవో చిరంజీవి గురువారం తెలిపారు.ఇట్టి ముసాయిదా గ్రామ పంచాయతీ, వార్డు వారీ ఓటర్ల జాబీతా విషయములో ఏవైనా అభ్యంతరములు ఉన్న యెడల ఈనెల 28 నుండి 30వ తేదీ వరకు గ్రామ పంచాయతీలలో కానీ,మండల ప్రజా పరిషత్ కార్యాలయము రాయికల్ యందు కానీ వ్రాతపూర్వకముగా అభ్యంతరములు సమర్పించినచో పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.మొత్తం ఓట్లు - 39412, పురుషులు - 18554, స్త్రీలు - 20858 లు ఓట్లు కలిగి ఉన్నారని వివరించారు.

## ఓపిఎస్ సాధన పోరాట సభను విజయవంతం చేయాలి





**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 28 :** సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం, ఓపిఎస్ సాధన పోరాట సభను విజయవంతం చేయాలని టిజిఈజెఎసి జగిత్యాల జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ రవిబాబులు అన్నారు. గురువారం జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించి పెన్షన్ విద్రోహ దినం, ఓపిఎస్ సాధన పోరాట సభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న జిల్లా కలెక్టరేట్ ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన, అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు హైద్రాబాద్లోని ఆర్టిసి కళాభవన్లో ఓపిఎస్ సాధన పోరాట సభలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సురేష్, రాంచంద్రం,రామ్‌రెడ్డి, గంగరాజం, హరి అశోక్ కుమార్, నర్సింగరావు, అరుణ, హరి కిరణ్, హన్మంతరెడ్డి, షాహెద్ బాబు, రవిచంద్ర, రవీందర్, రాములు, శ్రీనివాస్, నారాయణ, శ్రీనివాస్, రాజేందర్, జనార్ధన్, కృష్ణచైదన్య, శంకరయ్య, రాఘవేందర్, శ్రీనివాస్: సురేష్ కుమార్, భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు పలువురి పరామర్శ



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఆగస్టు 28 :** సోదరుని వియోగానికి గురైన కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను కరీంనగర్ డెయిరీ చైర్మన్ చెల్మెడ రాజేశ్వరరావు, బీఆర్ఎస్ నేత, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, హుజురాబాద్ కు చెందిన పీసీసీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి, పెద్దపల్లి కాంగ్రెస్ నేత పెరుక శ్యామ్ తో పాటు కరీంనగర్ న్యాయవాది కొరివి వేణుగోపాల్ తదితరులు పరామర్శించారు.

## వరద నీటిలో చిక్కుకున్న వారికి ఆహార పదార్థాల చేరవేత



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 27 :** గంభీరావుపేట మండలం ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న వారికి డ్రోన్ సహాయంతో ఆహార పదార్థాలను తరలించినట్లికలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పి మహేష్ బి గితే తెలిపారు. నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్టు అవతలి వైపు పశువులను మేపేందుకు వెళ్లి ఐదుగురు అక్కడే చిక్కుకుపోయారు. కలెక్టర్, ఎస్పీ సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఎస్డీఆర్ఎఫ్ బృందాన్ని రప్పించినట్లు తెలిపారు. చిక్కుకున్న వారికి ఆహార సదుపాయం కల్పించినట్లు వివరించారు.

## గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-అదనపు కలెక్టర్ బిఎస్ లత**



**చురకలు,విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 28 :** గతరెండురోజులుగా కురుస్తున్న వర్షాలతో గోదావరిలోకి భారీగా వరదచేరడంతో జగిత్యాలజిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగా ల వద్ద గోదావరినది ఉప్పొంగ డంతోగురువారంజిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత, సంబంధిత అధికారులు గోదావరి ఉధృతిని పరిశీలించారు.ఎగువప్రాంతాల్లో నుండి భారీగా వస్తున్న వరదతో గోదావరిలోమరింతనీటి ఉధృతి పెరగనుందని,గోదావరిస్నానాల కు వచ్చే భక్తులు అప్రమత్తంగా ఉండాలని, గోదావరి లోతట్టు ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా అధికారులు చర్యలు చేపట్టాల ని సూచించారు. మత్సకారులు, పశువుల కాపరులు గోదావరి పరిసరాల్లోకివెళ్లవద్దని,లోతట్టు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని,ఎప్పటి కప్పుడు గోదావరి ఉధృతిని పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులను అదనపు కలెక్టర్ లత ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ తహశీల్దార్ శేఖర్, కోటేశ్వర స్వామి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



